శ్రీ కాళ హస్తీశ్వర శతకం-
శ్రీవిద్యుత్కలితాఽజవంజవమహా జీమూతపాపాంబుధా

https://www.chalisa.online

|| శ్రీ కాళ హస్తీశ్వర శతకం ||
శ్రీవిద్యుత్కలితాఽజవంజవమహా-జీమూతపాపాంబుధా-
రావేగంబున మన్మనోబ్జసముదీ-ర్ణత్వంబు~◌ం గోల్పోయితిన్ ।
దేవా! మీ కరుణాశరత్సమయమిం-తే~◌ం జాలు~◌ం జిద్భావనా-
సేవం దామరతంపరై మనియెదన్- శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 1 ॥
వాణీవల్లభదుర్లభంబగు భవద్ద్వారంబున న్నిల్చి ని
ర్వాణశ్రీ~◌ం జెఱపట్ట~◌ం జూచిన విచారద్రోహమో నిత్య క
ళ్యాణక్రీడల~◌ం బాసి దుర్దశలపా లై రాజలోకాధమ
శ్రేణీద్వారము దూఱ~◌ంజేసి తిపుడో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 2 ॥
అంతా మిధ్య తలంచి చూచిన నరుం డట్లౌ టెఱింగిన్ సదా
కాంత ల్పుత్రులు నర్ధమున్ తనువు ని క్కంబంచు మోహార్ణవ
చిభ్రాంతిం జెంది జరించు గాని పరమార్ధంబైన నీయందు~◌ం దా~◌ం
జింతాకంతయు జింత నిల్ప~◌ండుగదా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 3 ॥
నీ నా సందోడ~◌ంబాటుమాట వినుమా నీచేత జీతంబు నే~◌ం
గానిం బట్టక సంతతంబు మది వేడ్కం గొల్తు నంతస్సప
త్నానీకంబున కొప్పగింపకుము నన్నాపాటీయే చాలు~◌ం దే
జీనొల్లం గరి నొల్ల నొల్ల సిరులన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 4 ॥
భవకేలీమదిరామదంబున మహా పాపాత్ము~◌ండై వీడు న
న్ను వివేకింప~◌ం డటంచు నేను నరకార్ణోరాశిపాలైన~◌ం బ
ట్టవు; బాలుండొకచోట నాటతమితోడ న్నూత~◌ం గూలంగ~◌ం దం
డ్రి విచారింపక యుండునా కటకటా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 5 ॥

www.chalisa.online

స్వామిద్రోహము~ం జేసి యేనొకని గొల్వంబోతినో కాక నే
నీమాట న్విననొల్లకుండితినొ నిన్నే దిక్కుగా~ం జూడనో
యేమీ ఇట్టివృధాపరాధినగు నన్నీ దుఃఖవారాశివీ
చీ మధ్యంబున ముంచి యుంపదగునా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 6 ॥
దివిజక్ష్మా రుహ ధేను రత్న ఘనభూతి ప్రస్ఫురద్రత్నసా
నువు నీ విల్లు నిధీశ్వరుండు సఖు~ం డర్ణోరాశికన్యావిభుం
డువిశేషార్చకు~ం డింక నీకెన ఘనుండుం గల్గునే నీవు చూ
చి విచారింపవు లేమి నెవ్వ~ండుడుపున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 7 ॥
నీతో యుద్ధము చేయ నో~ంప~ం గవితా నిర్మాణశక్తి న్నినుం
బ్రీతుంజేయగలేను నీకొఱకు దండ్రింజంపగా~ంజాల నా
చేతన్ రోకట నిన్ను మొత్తవెఱతుంజీకాకు నాభక్తి యే
రీతిన్నాకి~ంక నిన్ను జూడగలుగన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 8 ॥
ఆలుంబిడ్డలు దల్లిదండ్రులు ధనంబంచు న్మహాబంధనం
బేలా నామెడ గట్టినాడవిక నిన్నేవేళ~ం జింతింతు ని
ర్మూలంబైన మనంబులో నెగడు దుర్మోహాబ్ధిలో~ం గ్రుంకి యీ
శీలామాలపు జింత నెట్లుడిపెదో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 9 ॥
నిప్పై పాతకతూలశైల మడచున్ నీనామమున్ మానవుల్
తప్పన్ దవ్వుల విన్న నంతక భుజాదర్పోద్ధతక్లేశముల్
తప్పుందారును ముక్తు లౌదు రవి శాస్త్రంబుల్మహాపండితుల్
చెప్పంగా దమకింక శంక వలెనా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 10 ॥
వీడెంబబ్బిన యప్పుడుం దమ నుతుల్ విన్నప్పుడుంబొట్టలో~ం
గూడున్నప్పుడు శ్రీవిలాసములు పైకొన్నప్పుడుం గాయకుల్
పాడంగ వినునప్పుడున్ జెల~ంగు దంభప్రాయవిశ్రాణన
క్రీడాసక్తుల నేమి చెప్పవలెనో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 11 ॥
నిను సేవింపగ నాపదల్ వొడమనీ నిత్యోత్సవం బబ్బనీ
జనమాత్రుండననీ మహాత్ము డననీ సంసారమోహంబు పై
కొననీ జ్ఞానము గల్గనీ గ్రహగనుల్ గుందింపనీ మేలువ
చ్చిన రానీ యవి నాకు భూషణములో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 12 ॥
ఏ వేదంబు బఠించె లూత భుజంగం బేశాస్త్రములూ్సచె దా
నే విద్యాభ్యసనంబొనర్చె~ం గరి చెంచేమంత్ర మూహించె బో
ధావిర్భావనిదానముల్ చదువులయ్యా! కావు! మీపాదసం
సేవాసక్తియె కాక జంతుతతికిన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 13 ॥
కాయల్ గాచె వధూనఖాగ్రములచే గాయంబు వక్షోజముల్
రాయన్ రాపడె ఱొమ్ము మన్మధ విహారక్లేశవిభ్రాంతిచే
బ్రాయం బాయెను బట్టగట్టె దలచెప్పన్ రోత సంసారమే~ం
జేయంజాల విరక్తు~ం జేయ~ంగదవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 14 ॥
నిన్నేరూపముగా భజింతు మదిలో నీరూపు మోకాలొ స్త్రీ
చన్నో కుంచము మేకపెంటికయొ యీ సందేహముల్మాన్పి నా
కన్నారన్ భవదీయమూర్తి సగుణా కారంబుగా జూపవే
చిన్నీరేజవిహారమత్తమధుపా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 15 ॥

www.chalisa.online

నిను నావాఁకిలి గావుమంటినొ మరున్నీలాకాభ్రాంతిఁ గుం
టెన పొమ్మంటినొ యెంగిలిచ్చి తిను తింటేఁగాని కాదంటినో
నిను నెమ్మిందగ విశ్వసించుసుజనానీకంబు రక్షింపఁజే
సిన నావిన్నపమేల గైకొనవయా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 16 ॥
ఱాలన్ ఱువ్వగఁ జేతులాడవు కుమారా! రమ్ము రమ్మంచునేఁ
జాలన్ జంపంగ నేత్రము ఁదివియంగాశక్తుండనేఁ గాను నా
శీలం బేమని చెప్పనున్నదిఁక నీ చిత్తంబు నా భాగ్యమో
శ్రీలక్ష్మీపతిసేవితాంఘ్రియుగళా! శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 17 ॥
రాజుల్ మత్తులు వారిసేవ నరకప్రాయంబు వారిచ్చునం
భోజాక్షీచతురంతయానతురగీ భూషాదు లాత్మవ్యథా
బీజంబుల్ తదపేక్ష చాలు మరితృప్తిం బొందితిన్ జ్ఞానల
క్ష్మీజాగ్రత్పరిణామ మిమ్ము దయతో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 18 ॥
నీరూపంబు దలంపఁగాఁ దుదమొదల్ నేగాన నీవైనచో
రారా రమ్మని యంచుఁ జెప్పవు పృథారంభంబు లింకేటికిన్!
నీర న్ముంపుము పాల ముంపు మిఁక నిన్నే నమ్మినాఁడం జుమీ
శ్రీరామార్చిత పాదపద్మయుగళా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 19 ॥
నీకు న్మాంసము వాంఛయేని కఱవా నీచేత లేడుండఁగాఁ
జోకైనట్టి కుఠారముండ ననల జ్యోతుండ నీరుండఁగా
బాకం బొప్ప ఘటించి చేతిపునుకన్ భక్షింపకాబోయచేఁ
జేకొం టెంగిలిమాంసమిట్లు దగునా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 20 ॥
రాజై దుష్కృతిఁ జెందెఁ జందురుండు రారాజై కుబేరుండు దృ
గ్రాజీవంబునఁ గాంచె దుఃఖము కురుక్ష్మాపాలుఁ డామాటనే
యాజిం గూలె సమస్తబంధువులతో నా రాజశబ్దంబు చీ
ఛీ జన్మాంతరమందు నొల్లనుజుమీ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 21 ॥
రాజర్థాతుఁడైనచో నెచట ధర్మంబుండు నేరీతి నా
నాజాతిక్రియ లేర్పడున్ సుఖము మాన్యశ్రేణి కెట్లబ్బు రూ
పాజీవాళికి నేది దిక్కు ధృతినీ భక్తుల్ భవత్పాదనీ
రేజంబుల్ భజియింతు రేతెఱఁగునన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 22 ॥
తరఁగల్ పిప్పలపత్రముల్ మెఱఁగు టద్దంబుల్ మరుద్దీపముల్
కరికర్ణాంతము లెండమావుల తతుల్ ఖద్యోత్కీటప్రభల్
సురవీధీలిఖితాక్షరంబు లసువుల్ జ్యోత్స్నాపఃపిండముల్
సిరులందేల మదాంధులౌదురు జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 23 ॥
నిన్నున్నమ్మిన రీతి నమ్మ నొరులన్ నీకన్న నాకెన్నలే
రన్నల్దమ్ములు తల్లిదండ్రులు గురుందాపత్సహాయుండు నా
యన్నా! యెన్నఁడు నన్ను సంస్కృతివిషాదాంభోధి దాటించి య
చ్ఛిన్నానందసుఖాబ్ధిఁ దేల్చెదో కదే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 24 ॥
నీ పంచం బడియుండగాఁ గలిగినన్ భిక్షాన్నమే చాలు న్
క్షేపం బబ్బిన రాజకీటముల నేసేవింపఁగానోప నా
శాపాశంబులఁ జుట్టి త్రిప్పకుము సంసారార్థమై బంటుగాఁ
జేపట్టం దయ గల్గేనేని మదిలో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 25 ॥

www.chalisa.online

నీ పేరున్ భవదంఘ్రితీర్థము భవన్నిష్ఠ్యూత తాంబూలమున్
నీ పళ్లెంబు ప్రసాదముం గొనికదా నే బిడ్డనైనాఁడ న
న్నీపాటిం గరుణింపు మోఁప నిఁక నీనెవ్వారికిం బిడ్డగాఁ
జేపట్టం దగుఁ బట్టి మానఁ దగదో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 26 ॥
అమ్మా యయ్య యటంచు నెవ్వరిని నేనన్నన్శివా! నిన్నునే
సుమ్మీ! నీ మదిఁ దల్లిదండ్రులనటంచు న్జూడఁగాఁబోకు నా
కిమ్మైఁ దల్లియుఁ దండ్రియున్ గురుఁడు నీవే కాక సంసారపుం
జిమ్మంజీకంటి గప్పిన న్గడవు నన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 27 ॥
కొడుకుల్ పుట్ట రటంచు నేడ్తు రవివేకుల్ జీవనభ్రాంతులై
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రున కనేకుల్ వారిచే నేగతుల్
వడసెం బుత్రులు లేని యా శుకునకున్ బాటిల్లెనే దుర్గతుల్!
చెడునే మోక్షపదం మపుత్రకునకున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 28 ॥
గ్రహదోషంబులు దుర్నిమిత్తములు నీకళ్యాణనామంబు ప్ర
త్యహముం బేర్కొనుత్తమోత్తముల బాధంబెట్టగానోపునే?
దహనుం గప్పంగంజాలునే శలభసంతానంబు నీ సేవఁ జే
సి హతక్లేసులు గారుగాక మనుజుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 29 ॥
అడుగంమోనిక నన్యమార్గరతులంబ్రాణావనోత్సాహినై
యడుగంబోయిన మోదు నీదు పదపద్మారాధకశ్రేణియు
న్నెడకు న్నిన్ను భజింపంగాఁగనియు నాకేలా పరాపేక్ష కో
రెడి దింకేమి భవత్ప్రసాదమె తగున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 30 ॥
మదమాతంగము లందలంబుల హరుల్ మాణిక్యము ల్పల్లకుల్
ముదితల్ చిత్రదుకూలము ల్పరిమళంబు ల్మోక్షమీఁజాలునే?
మదిలో వీని నపేక్షసేసి నృపధామద్వారదేశంబుఁ గా
చి దినంబుల్ వృధపుత్తురజ్ఞులకటా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 31 ॥
రోసీ రోయదు కామినీజనుల తారుణ్యోరుసౌఖ్యంబులన్
పాసీ పాయరు పుత్రమిత్రజన సంపద్భ్రాంతి వాంఛాలతల్
కోసీ కోయదు నామనం బకట నీకుం బ్రీతిగా సత్ క్రియల్
చేసీ చేయదు దీని త్రుళ్ళణపవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 32 ॥
ఎన్నేళ్ళుండు నేమి గందు నిఁకనేనెవ్వారి రక్షించెదన్
నిన్నే నిష్ఠ భజించెద న్నిరుపమోన్నిద్రప్రమోదంబు నా
కెన్నండబ్బెడు నంతకాలమిఁక నేనిట్లున్న నేమయ్యెడిం?
జిన్నంబుచ్చక నన్ను నేలుకొలవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 33 ॥
చావం గాలము చేరువౌ టెఱిఁగియుం జాలింపఁగా లేక న
న్నెవైద్యుండు చికిత్సఁ బ్రోవఁగలఁడో యేమందు రక్షించునో
ఏ వేల్పుల్ కృపఁజూతురో యనుచు నిన్నింతైనఁ జింతింపఁడా
జీవచ్ఛ్రాద్ధముఁ జేసికొన్న యతియున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 34 ॥
దినముం జిత్తములో సువర్ణముఖరీ తీరప్రదేశామ్రకా
ననమధ్యోపల వేదికాగ్రమున నానందంబునం బంకజా
సననిష్ఠ న్ననుఁ జూడఁ గన్నదివో సౌఖ్యంబు లక్ష్మీవిలా
సినిమాయానటనల్ సుఖంబు లగునే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 35 ॥

www.chalisa.online

ఆలంచు న్మెడ~ం గట్టి దానికి నవత్యశ్రేణి~ం గల్పించి త
ద్వాలవ్రాతము నిచ్చిపుచ్చుటను సంబంధంబు గావించి యా
మాలర్మంబున బాంధవం బనెడి ప్రేమం గొందఱం ద్రిప్ప~ంగా~ం
సీలనీ్సల యమర్చిన ట్లొస~ంగితో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 36 ॥
తనువే నిత్యముగా నొనర్చు మదిలేదా చచ్చి జన్మింపకుం
డ నుపాయంబు ఘటింపు మాగతుల రెంట న్నేర్పు లేకున్న లే
దని నాకిప్పుడ చెప్పు చేయ~ంగల కార్యంబున్న సంసేవ~ం జే
సి నినుం గాంచెద~ంగాక కాలముననో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 37 ॥
పదునాల్గేలె మహాయుగంబు లొక భూపాలుండు; చెల్లించె న
య్యుదయాస్తాచలసంధి నాజ్ఞ నొక~ం డాయుష్మంతుండై వీరియ
భ్యుదయం బెవ్వరు చెప్ప~ంగా వినరొ యల్పుల్మత్తులై యేల చ
చ్చెదరో రాజుల మంచు నక్కటకటా! శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 38 ॥
రాజన్నంతనె పోవునా కృపయు ధర్మంబాభిజాత్యంబు వి
ద్యాజాతక్షమ సత్యభాషణము విద్వన్మిత్రసంరక్షయున్
సౌగన్యంబు కృతంబెఱుంగటయు విశ్వాసంబు గాకున్న దు
ర్బీజశ్రేష్ఠులు గా~ం గతంబు గలదే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 39 ॥
మును నీచే నపవర్గరాజ్యపదవీ మూర్ధాభిషేకంబు గాం
చిన పుణ్యాత్ములు నేను నొక్కసరివో చింతించి చూడంగ నె
ట్లనినం గీటఫణీంద్రపోతమదవే దండోగ్రహింసావిచా
రిని గాంగా~ం నిను గాన~ంగాక మదిలో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 40 ॥
పవమానాశనభూషణప్రకరమున్ భద్రేభచర్మంబు నా-
టవికత్వంబు~ం ప్రియంబులై భుగహశుండాలాతవీచారులన్
భవదుఃఖంబుల~ం బాపు టొప్పు~ం జెల~ందింబాటించి కైవల్యమి-
చ్చి వినోదించుట కేమి కారణమయా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 41 ॥
అమరస్త్రీల రమించినం జెడదు మోహం బింతయున్ బ్రహ్మప-
ట్టము సిద్ధించిన నాస దీఱదు నిరూఢక్రోధమున్ సర్వలో-
కముల న్మ్రింగిన మాన దిందు~ం గల సౌ-ఖ్యం బొల్ల నీసేవ~ం జే-
సి మహాపాతకవారిరాశి~ం గడతున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 42 ॥
చనువారిం గని యేడ్చువారు జము~ండా సత్యంబుగా వత్తు మే
మనుమానంబి~ంక లేదు నమ్మమని తారావేళ నారేవునన్
మును~ంగంబోవుచు బాస సేయుట సుమీ ముమ్మాటికిం జూడగా~ం
జెనటు ల్గానరు దీనిభావమిదివో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 43 ॥
భవదుఃఖంబులు రాజకీటముల నేబ్రార్థించినం బాయునే
భవదంఘ్రిస్తుతిచేత~ంగాక విలసద్వాలక్షుధాక్లేశదు
ష్టవిధుల్మానునె చూడ మే~ంకమెడచంటందల్లి కారుణ్యదృ
ష్టివిశేషంబున నిచ్చి చంట~ంబలె నో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 44 ॥
పవి పుష్పంబగు నగ్ని మంచగు నకూపారంబు భూమీస్థలం
బవు శత్రుం డతిమిత్రు~ండౌ విషము దివ్యాహారమౌ నెన్న~ంగా
నవనీమండలిలోపలన్ శివ శివే త్యాభాషణోల్లాసికిన్
శివ నీ నామము సర్వవశ్యకరమౌ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 45 ॥

www.chalisa.online

లేవో కానల~ం గంధమూలఫలముల్ లేవో గుహల్ తోయముల్
లేవో యేఱుల~ం బల్లవాస్తరణముల్ లేవో సదా యాత్మలో
లేవో నీవు విరక్తుల న్మనుప జాలిం బొంది భూపాలురన్
సేవల్ సేయ~ంగ~ం బోదు రేలొకొ జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 46 ॥
మును నే~ం బుట్టిన పుట్టు లెన్ని గలవో మోహంబుచే నందు~ంజే
సిన కర్మంబుల ప్రోవు లెన్ని గలవో చింతించినన్ గాన నీ
జననంబే యని యున్న వాడ నిదియే చాలింపవే నిన్ను~ం గొ
ల్చిన పుణ్యంబునకుం గృపారతు~ండవై శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 47 ॥
తను వెందాక ధరిత్రి నుండు నను నందాకన్ మహారోగదీ
పనదుఃఖాదుల~ం బొందకుండ ననుకంపాదృష్టి వీక్షించి యా
వెనుకన్ నీపదపద్మముల్ దల~ంచుచున్ విశ్వప్రపంచంబు~ం బా
సిన చిత్తంబున నుండ~ంజేయంగదవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 48 ॥
మలభూయిష్ట మనోజధామము సుషుమ్నాద్వారమో యారు కుం
డలియో పాదకరాక్షియుగ్మంబులు షట్కంజంబులో మోము దా
జలజంబో నిటలంబు చంద్రకళయో సంగంబు యోగంబొ గా
సిలి సేవింతురు కాంతలన్ భువి జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 49 ॥
జలకంబుల్ రసముల్ ప్రసూనములు వాచాబంధముల్ వాద్యము
ల్కలశబ్ధధ్వను లంచితాంబర మలంకారంబు దీప్తు ల్మెఱుం
గులు నైవేద్యము మాధురీ మహిమగా~ం గొల్తున్నినున్ భక్తిరం
జిల దివ్యార్చన గూర్చి నేర్చిన క్రియన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 50 ॥
ఏలీల న్నుతియింపవచ్చు నుపమోత్ప్రేక్షాధ్వనివ్యంగ్యశ
బ్ధాలంకారవిశేషభాషల కలభ్యంబైన నీరూపముం
జాలు~ంజాలు~ం గవిత్వముల్నిలుచునే సత్యంబు వర్ణించుచో
ఛీ! లజ్జింపరుగాక మాదృశకవుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 51 ॥
పాలుం బువ్వయు~ం బెట్టెదం గుడువరా పాపన్న రా యన్న లే
లేలెమ్మన్న నరంటిపండ్లు~ం గొని తేలేకున్న నేనొల్లనం
చే లాలింపరే తల్లిదండ్రులప్పు డట్లే తెచ్చి వాత్సల్య ల
క్ష్మీలీలావచనంబులం గుడుపరా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 52 ॥
కలలంచున్ శకునంబులంచు గ్రహయోగం బంచు సాముద్రికం
బు లటంచుం దెవులంచు దిష్టమనుచున్ భూతంబులంచు న్విషా
దులటంచు న్నిమిషార్ధ జీవనములంచుం బ్రీతి~ం బుట్టించి యీ
సిలుగుల్ ప్రాణులకెన్ని చేసితివయా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 53 ॥
తలమీ~ందం గుసుమప్రసాద మలికస్థానంబుపై భూతియున్
గళసీమంబున దండ నాసికతుదన్ గంధప్రసారంబు లో
పల నైవేద్యము~ం జేర్చు నే మనుజ్~ం డాభక్తుండు నీకెప్పుడుం
జెలికాడై విహరించు రౌప్యగిరిపై శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 54 ॥
ఆలుం బిడ్డలు మిత్రులున్ హితులు నిష్టార్థంబు లీనేర్తురే
వేళ న్వారి భజింప~ం జాలిపడ కావిర్భూత మోదంబునం
గాలంబెల్ల సుఖంబు నీకు ని~ంక భక్తశ్రేణి రక్షింపకే
శ్రీలెవ్వారికి~ం గూడంబెట్టెదవయా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 55 ॥

www.chalisa.online

సులభుల్మూర్ఖు లనుత్తమోత్తముల రాజుల్గల్గియేవేళ న
న్నలంతలబెట్టిన నీ పదాబ్జములఁ బాయంజాల నేమిచ్చినం
గలధౌతాచల మేలు టంబునిధిలోఁ గాపుండు టబ్జంబు పైఁ
జెలువొప్పన్ సుఖియింపఁ గాంచుట సుమీ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 56 ॥
కలధౌతాద్రియు నస్థిమాలికయు గోగంధర్వమున్ బున్కయుం
బులితోలు నృసితంబుఁ బాఁపతొదవుల్ పోకుండఁ దోఁబుట్లకై
తొలి నేవారలతోడఁ బుట్టక కళాదుల్గల్గె మేలయ్యెనా
సిలువుళూరముచేసికొం టెఱింగియే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 57 ॥
శ్రుతులభ్యాసముచేసి శాస్త్రగరిమల్ శోధించి తత్త్వంబులన్
మతి నూహించి శరీర మస్థిరము బ్రహ్మంబెన్న సత్యంబు గాం
చితి మంచున్ సభలన్ వృధావచనము ల్చెప్పంగనే కాని ని
ర్జితచిత్తస్థిర సౌఖ్యముల్ దెలియరో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 58 ॥
గతి నీవంచు భజించువార లపవర్గం బొందగానేల సం
తతముం గూటికినై చరింప వినలేదా యాయు రన్నం ప్రయ
చ్ఛతి యంచున్మొఱవెట్టగా శ్రుతులు సంసారాంధకారాభి దూ
షితదుర్మార్గుల్ గానఁ గానంబడవో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 59 ॥
రతిరా జుద్ధతి మీఱ నొక్కపరి గోరాజాశ్వుని న్మొత్తఁ బో
నతఁ డాదర్పకు వేగ నొత్త గవయం బాంబోతునుం దాఁకి యు
గ్రతఁ బోరాడంగనున్న యున్నడిమి లేఁగల్వోలె శోకానల
స్థితిపాలై మొఱపెట్టునన్ మనుపవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 60 ॥
అంతా సంశయమే శరీరఘటనంబంతా విచారంబె లో
నంతా దుఃఖపరంపరానివితమె మేనంతా భయభ్రాంతమే
యంతానంతశరీరశోషణమె దుర్వ్యాపారమే దేహికిన్
జింతన్ నిన్నుఁ దలంచి పొందరు నరుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 61 ॥
సంతోషించితినిఁ జాలుంజాలు రతిరాజద్వారసౌఖ్యంబులన్
శాంతిన్ బొందితిఁ జాలుఁజాలు బహురాజద్వారసౌఖ్యంబులన్
శాంతిం బొందెదఁ జూపు బ్రహ్మపదరాజద్వారసౌఖ్యంబు ని
శ్చింతన్ శాంతుఁడ నౌదు నీ కరుణచే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 62 ॥
స్తోత్రం బన్యులఁ జేయనొల్లని వ్రతస్థుల్వోలె వేసంబుతోఁ
బుత్రీ పుత్ర కలత్ర రక్షణ కళాబుద్ధిన్ నృపాలా(అ)ధమన్
బాత్రం బంచు భజింపఁబోదు రితియున్ భాష్యంబె యివ్వారిచా
రిత్రం బెన్నఁడు మెచ్చ నెంచ మదిలో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 63 ॥
అకలంకస్థితి నిల్పి నాడ మను ఘంటా(ఆ)రావమున్ బిందుదీ
పకళాశ్రేణి వివేకసాధనములొప్పన్ బూని యానందతా
రకదుర్గాటవిలో మనోమృగముగర్వస్ఫూర్తి వారించువా
రికిఁగా వీడు భవోగ్రబంధలతికల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 64 ॥
ఒకయర్ధంబు నిన్ను నే నడుగఁగా నూహించి నెట్లైనఁ బొ
మ్ము కవిత్వంబులు నాకుఁ జెందనివి యేమో యంటివా నాదుజి
హ్వకు నైసర్గిక కృత్య మింతియ సుమీ ప్రార్ధించుటే కాదు కో
రికల న్నిన్నునుగాన నాకు వశమా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 65 ॥

శుకముల్ కింశుకపుష్పముల్ గని ఫలస్తోమం బటంచున్నము
త్సుకతం దేర~ంగ~ం బోవు నచ్చట మహా దుఃఖంబు సిద్ధించు~ం; గ
ర్మకళాభాషలకెల్ల~ం బ్రాపులగు శాస్త్రంబు ల్వీలోకించువా
రికి నిత్యత్వమనీష దూరమగు~ంజూ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 66 ॥
ఒకరిం జంపి పదస్థులై బ్రతుక~ం దామొక్కొక్క రూహింతురే
లొకొ తామెన్న~ండు~ం జావరో తమకు~ం బోవో సంపదల్ పుత్రమి
త్రకళత్రాదులతోడ నిత్య సుఖమందం గందురో యున్నవా
రికి లేదో మృతి యెన్న~ండుం గటకట శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 67 ॥
నీ కారుణ్యము~ం గల్గినట్టి నరు~ం డేనీచాలయంబుల జొరం
డేకార్పణ్యపు మాటలాడ నరుగం డెవ్వారితో వేషముల్
గైకోడే మతముల్ భజింప~ం డిలనేకష్టప్రకారంబులన్
జీకాకై చెడిపో~ందు జీవనదశన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 68 ॥
జ్ఞాతుల్ ద్రోహంబు వాండ్రు సేయుకపటేర్యాది క్రియాదోషముల్
మాతండ్రాన సహింపరాదు ప్రతికర్మంబించుకే జేయగా~ం
బోతే దోసము గాన మాని యతినై పో~ంగోరినన్ సర్వదా
చేతఃక్రోధము మాన దెట్లు నడుతున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 69 ॥
చదువుల్ నేర్చిన పండితాధములు స్వేచ్ఛాభాషణక్రీడలన్
వదరన్ సంశయభీకరాటవులం ద్రోవళప్పి వర్తింప~ంగా
మదనక్రోధకిరాతులందు~ం గని భీమప్రౌఢిచే~ం దా~ంకినం
జెదరుం జిత్తము చిత్తగింప~ంగదవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 70 ॥
రోసిం దేంటిది రో~ంత దేంటిది మనొ రోగస్థుండై దేహి తా~ం
బూసిందేంటిది పూ~ంత లేంటివి మదా(అ)పూతంబు లీ దేహముల్
మూసిందేంటిది మూ~ంతలేంటివి సదామూఢత్వమే కాని తా~ం
జేసిందేంటిది చేంతలే~ంటివి వృధా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 71 ॥
శ్రీ శైలేశు భజింతునో యభవుంగాంచీ నాథు సేవింతునో
కాశీవల్లభు~ం గొల్వంబోదునొ మహా కాళేశు~ం బూజింతునో
నాశీలం బణువైన మేరు వనుచున్ రక్షింపవే నీ కృపా
శ్రీ శృంగారవిలాసహాసములచే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 72 ॥
అయవార్లై చరియింపవచ్చు~ం దన పాదాం(అ)భోజతీర్థంబులన్
దయతో~ం గొమ్మనవచ్చు సేవకుని యర్థప్రాణదేహాదుల
న్నియు నా సొమ్మనవచ్చు~ంగాని సిరులన్నిందించి నిన్నాత్మని
ష్ఠ్కియతం గాన~ంగరాదు పండితులకున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 73 ॥
మాయా(అ) జాండకరండకోటి~ం బొడిగామర్దించిరో విక్రమా(అ)
జేయుం గాయజు~ం జంపిరో కపటలక్ష్మీ మోహముం బాసిరో
యాయుర్దయభుజంగమృత్యువు ననాయాసంబునన్ గెల్చిరో
శ్రేయోదాయక్ లౌదు రెట్టు లితరుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 74 ॥
చవిగా~ం జూడ వినంగ మూర్కొన~ం దనూసంఘర్షణాస్వాదమొం
ద వినిర్మించెద వేల జంతువుల నేతత్క్రీడలే పాతక
వ్యవహారంబలు సేయునేమిటికి మాయావిద్యచే బ్రొద్దుపు
చ్చి వినోదింప~ంగ దీన నేమి ఫలమో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 75 ॥

www.chalisa.online

వెనుకం జేసిన ఘోరదుర్దశలు భావింపంగ రో~ంతయ్యెడున్
వెనుకన్ ముందట వచ్చు దుర్మరణముల్ వీక్షింప భీతయ్యెడున్
నను నే~ంజూడగ నావిధుళలంచియున్ నాకే భయం బయ్యెడుం
జెనకుంజీ~ంకటియాయె~ం గాలమునకున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 76 ॥
పరిశీలించితి మంత్రతంత్రములు చెప్ప న్వింటి సాంఖ్యాదియో
గ రహస్యంబులు వేద శాస్త్రములు వక్కాణించితిన్ శంకవో
దరయం గుమ్మడికాయలోని యవగింజంత్రైన నమ్మిచంచి సు
స్థిరవిజ్ఞానము త్రోవ~ం జెప్ప~ంగదవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 77 ॥
మొదలం జేసినవారి ధర్మములు నిర్మూలంబుగా~ం జేసి దు
ర్మదులై యిప్పుడు వారె ధర్మము లొనర్పం దమ్ము దైవంబు న
వ్వడె రానున్న దురాత్ములెల్ల దమత్రోవం బోవరే ఏల చే
సెదరో మీ~ందు దలంచిచూడ కథముల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 78 ॥
కాసంత్రైన సుఖం బొనర్చునొ మనఃకామంబు లీడేర్చునో
వీసంబైనను వెంటవచ్చునొ జగద్విఖ్యాతి~ం గావించునో
దోసంబు ల్చెడ~ం బొపునో వలసినందోడ్తో మిముం జూపునో
ఛీ! సంసారదురాశ యేలుదుపవో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 79 ॥
ఒకపూ~ంటించుక కూడ తక్కువగునే నోర్వంగలే~ం డెండకో
పక నీడన్వెదకుం జలిం జడిచి కుంపట్లెత్తుకో~ంజూచు వా
నకు నిండిండ్లును దూఱు నీతనువు దీనన్వచ్చు సౌఖ్యంబు రో
సి కడాసింపరుగాక మర్త్యులకట శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 80 ॥
కేదారాదిసమస్తతీర్థములు కోర్మింజూడ~ం బోనే~ంటికిన్
గాడా ముంగిలి వారణాసి! కడుపే కైలాసశైలంబు మీ
పాదధ్యానము సంభవించునపుడే భావింప నజ్ఞానల
క్ష్మీదారిద్ర్యులు గారె లోకు లకటా! శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 81 ॥
తమకొం బొప్ప~ం బరాంగనాజనపర ద్రవ్యంబులన్ ముచ్చిలం
గ మహోద్యోగము సేయనెమ్మనముదొంగం బట్టి వైరాగ్యపా
శములం జుట్టి బిగిమంచి నీదుచరణ స్తంభంజునం గట్టివై
చి ముదం బెప్పుడు~ం గల్గ~ంజేయ గడవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 82 ॥
వేధం దిట్టగరాదుగాని భువిలో విద్వాంసులంజేయ నే
లా ధీచాతురి~ం జేసె~ం జేసిన గులామాపాటనే పోక క్షు
ద్బాధాదుల్ గలిగింపనేల యది కృత్యంబైన దుర్మార్గులం
జీ! ధాత్రీశుల~ం జేయనే~ంటి కకటా! శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 83 ॥
పుడమి న్నిన్నొక బిల్వపత్రముననే~ం బూజించి పుణ్యంబునుం
బడయన్నేరక పెక్కుదైవములకుం బప్పుల్ ప్రసాదంబులం
గుడుముల్ దోసెలు సారెసత్తులడుకుల్ గుగ్గిళ్ళునుం బేట్టుచుం
జెడి యెందుం గొఱగాకపోదు రకటా! శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 84 ॥
విత్తజ్ఞానము పాదు చిత్తము భవావేశంబు రక్షాంబువుల్
మత్తత్వంబు తదంకురం ఐనృతముల్ మాఱాకు లత్యంతదు
ద్వృత్తుల్ పువ్వులు~ం బండ్లు మన్మధముఖా విర్భూతదోషంబులుం
జిత్తాధ్యున్నతనింబభూజమునకున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 85 ॥

www.chalisa.online

నీపైఁ గావ్యము చెప్పుచున్న యతఁడున్నీపద్యముల్ వ్రాసియి
మ్మా పాఠంమొనరింతునన్న యతఁడున్ మంజుప్రబంధంబు ని
ష్ఠాపూర్తిం బరియించుచున్న యతఁడున్ సద్బాంధవుల్ గాక చీ
చీ! పృష్ఠాగతబాంధవంబు నిజమా! శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 86 ॥
సంపద్గర్వముఁ బాఱఁద్రోలి రిపులన్ జంకించి యాకాంక్షలన్
దంపుల్వొట్టి కళంకము ల్నఱకి బంధక్లేశదోషంబులం
జింపుల్సేసి వయోవిలాసములు సంక్షేపించి భూతంబులం
జెంపల్వేయక నిన్నుఁ గాననగునా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 87 ॥
రాజశ్రేణికి దాసులై సిరులఁ గోరం జేరంగా సౌఖ్యమో
యీ జన్మంబు తరింపఁజేయగల మిమ్మే ప్రొద్దు సేవించు ని
ర్వ్యాజాచారము సౌఖ్యమో తెలియలేరౌ మానవు ల్పాపరా
జీజాతాతిమదాంధబుద్ధు లగుచున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 88 ॥
నిన్నం జూడరొ మొన్నఁ జూడరో జనుల్ నిత్యంబు జావంగ నా
పన్ను ల్గన్ననిధాన మయ్యెడి ధనభ్రాంతిన్ విసర్జింపలే
కున్నా రెన్నఁడు నిన్ను గండు రిక మర్త్యుల్ గొల్వరేమో నినున్
విన్నం బోవక యన్యదైవరతులన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 89 ॥
నన్నే యెనుఁగుతోలుదుప్పటము బువ్వాకాలకూతంబు చే
గిన్నే బ్రహ్మకపాల ముగ్రమగు భోగే కంఠహారంబు మేల్
నిన్నీలాగున నుంటయుం దెలిసియున్ నీపాదపద్మంబు చే
ర్చెన్ నారయణుఁ డెట్లు మానసముఁ దా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 90 ॥
ద్వారద్వారములందుఁ జంచుకిజనవ్రాతంబు దండంములన్
దోరంత్స్థలి బగ్గనం బొడుచుచున్ దుర్భాషలాడ న్మఱిన్
వారిం బ్రార్థనచేసి రాజులకు సేవల్సేయఁగాఁబోరుల
క్ష్మీరాజ్యంబును గోరి నీమరిజనుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 91 ॥
ఊరూరం జనులెల్ల బిక్ష మిదరోయుందం గుహల్గల్గవో
చీరానీకము వీధులం దొరుకరో శీతామృతస్వచ్ఛవాః
పూరం బేరులఁ బాఱదో తపసులంబ్రోవంగ నీవోపవో
చేరం బోవుదురేల రాగుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 92 ॥
దయ జూడుండని గొందఱాడుదురు నిత్యంబున్ నినుం గొల్చుచున్
నియమం బెంతో ఫలంబు నంతియెకదా నీవీయ పిండెంతో అం
తియకా నిప్పటియుం దలంపనను బుద్ధిం జూడ; నేలబ్బుని
ష్క్రియతన్ నిన్ను భజింప కిష్టసుఖముల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 93 ॥
ఆరావం బుదయించెఁ దారకముగ నాత్మాభ్రవీధిన్మహా(అ)
కారోకారమకారయుక్తమగు నోంకారాభిధానంబు చె
న్నారున్ విశ్వ మనంగఁ దన్మహిమచే నానాదబిందుల్ సుఖ
శ్రీ రంజిల్లఁ గడంగు నీవదె సుమీ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 94 ॥
నీభక్తు ల్మదివేల భంగుల నినున్సేవింబుచున్ వేడఁగా
లోభంబేటికి వారి కోర్కులు కృపళుత్వంబునం దీర్మరా
దా భవ్యంబుఁ దలంచి చూడు పరమార్థం బిచ్చి పొమ్మన్న నీ
శ్రీ భాండరములోఁ గొఱంతపడునా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 95 ॥

www.chalisa.online
www.chalisa.online
www.chalisa.online

మొదలన్యక్తులకిచ్చినా~ండవుగదా మోక్షంబు నే~ం డేమయా
ముదియంగా ముదియంగ~ం బుట్టు ఘనమౌ మోహంబు లోభంబు న
న్నది సత్యంబు కృపం దలంప నొకపుణ్యాత్ముండు నిన్నాత్మ గొ
ల్చి దినంబున్ మొఱవెట్ట~ంగా~ం గటగటా! శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 96 ॥
కాలద్వారకవాటబంధనము దుష్కాలప్రమాణక్రియా
లోలాజాలకచిత్రగుప్తముఖవ ల్మీకోగ్రజిహ్వాద్భుత
వ్యళవ్యాళవిరోధి మృత్యుముఖదంష్ట్రా(అ)హార్య వజ్రంబు ది
క్చేలాలంకృత! నీదునామ మరయన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 97 ॥
పదివేలలైనను లోకకంటకులచే~ం బ్రాప్రించు సౌఖ్యంబు నా
మదికిం బథ్యము గాదు సర్వమునకున్ మధ్యస్థు~ండై సత్యదా
నదయాదుల్ గల రాజు నాకొస~ంగు మేనవ్వాని నీ యట్లచూ
చి దినంబున్ ముదమొందుదున్ గడపటన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 98 ॥
తాతల్ తల్లియు~ం దండ్రియున్ మఱియు~ం బెద్దల్ చావగా~ం జూడరో
భీతిం బొంద~ంగనేల చావునకు~ంగా~ం బెండ్లాముబిడ్డల్ హిత
వ్రాతంబున్ బలవింప జంతువులకున్ వాలాయమైయుండంగా~ం
జేతోవీధి నరుండు నిన్గొలువ~ండో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 99 ॥
జాతుల్ సెప్పుట సేవసేయుట మృషల్ సంధించు టన్యాయవి
ఖ్యాతిం బొందుట కొండెకా~ండవుట హింసారంభకుండౌట మి
థ్యాతాత్పర్యములాడుటన్నియు~ం బరద్రవ్యంబునాశించి యీ
శ్రీ తా నెన్నియుగంబు లుండ~ంగలదో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 100 ॥
చెడుగుల్ కొందఱు కూడి చేయంగంబనుల్ చీకట్లు దూఱంగ~ం మా
ల్పడితిం గాన గ్రహింపరాని నిను నొల్లంజాల~ం బొమ్మంచు నిల్
వెలంద్రోచిన~ం జూరుపట్టుకొని నే వ్రేలాడుదుం గోర్కి~ం గో
రెడి యర్ధంబులు నాకు నేల యిడవో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 101 ॥
భసితోద్ధూళనధూసరాంగులు జటాభారోత్తమాంగుల్ తపో
వ్యసనముల్ సాధితపంచవర్ణరసముల్ వైరాగ్యవంతుల్ నితాం
తసుఖస్వాంతులు సత్యభాషణలు నుద్యద్రత్నరుద్రాక్షరా
జిసమేతుల్ తుదనెవ్వరైన గొలుతున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 102 ॥
జలజశ్రీ గల మంచినీళ్ళు గలవాచత్రాతిలో బాపురే!
వెలివాడ న్మఱి బా~ంపనిల్లుగలదావేసాలుగా నక్కటా!
నలి నా రెండు గుణంబు లెంచి మదిలో నన్నేమి రోయంగ నీ
చెలువంబైన గుణంబు లెంచుకొనవే శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 103 ॥
గడియల్ రెంటికొ మూ~ంటికో గడియకో కాదేని నే~ండెల్లియో
కడ నే~ండాదికొ యెన్న~ండో యెఱు~ం గ మీకాయంబు లీభూమిపై~ం
బడగా నున్నవి ధర్మమార్గమొకటిం బాటింప రీ మానవుల్
చెడుగుల్ నీపదభక్తియుం దెలియరో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 104 ॥
క్షితిలో దొడ్డతురంగసామజము లేచిత్రమ్ము లాందోళికా
తతు లే లెక్క విలాసినీజనసువస్త్రవ్రాత భూషాకలా
పతనూజాదిక మేమిదుర్లభము నీ పాదమ్ము లర్చించుచో
జితపంకేరుహపాదపద్మయుగళా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 105 ॥

www.chalisa.online

సలిలమ్ముల్ జుఖుకప్రమాణ మొక పుష్పమ్మున్ భవన్మౌళి ని
శ్చలబక్తిప్రపత్తిచే నరు~ండు పూజల్ సేయ~ంగా ధన్యు~ండౌ
నిల గంగాజలచంద్రఖండముల దానిందుం దుదిం గాంచు నీ
చెలువం బంతయు నీ మహత్త్వ మిదిగా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 106 ॥
తమనేత్రద్యుతి~ం దామె చూడ సుఖమైతాదాత్మ్యమున్ గూర్ప~ంగా
విమలమ్ముల్ కమలాభముల్ జితలసద్విద్యుల్లతాలాస్యముల్
సుమనోబాణజయప్రదమ్ములనుచున్ జూచున్ జనంబూనిహా
రిమృగాక్షీనివహమ్ముకన్నుగవలన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 107 ॥
పటవద్రజ్జుభుజంగవద్రజతవి భ్రాంతిస్ఫురచ్ఛుక్తివ
ద్ఘటవచ్చంద్రశిలాజపాకుసుమరు క్సాంగత్యవత్తంచువా
క్పటిమల్ నేర్తురు చిత్సుఖం బనుభవింపన్ లేక దుర్మేధనుల్
చిటుకన్నం దలపోయ~ంజూతు రధముల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 108 ॥
నిను నిందించిన దక్షుపై~ం దెగవో వాణీనాథు శాసింపవో
చనునా నీ పాదపద్మసేవకుల~ం దుచ్చం బాడు దుర్మార్గులం
బెనుపన్ నీకును నీదుభక్తతతికిన్ భేదంబు గానంగ వ
చ్చెనొ లేకుండిన నూఱకుండగలవా శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 109 ॥
కరిదైత్యున్ బొరిగొన్న శూలము క(రా)రగ్ర(స్థ)స్తంబు గాదో రతీ
శ్వరునిన్ గాల్చిన ఫాలలోచనశిఖా వర్గంబు చల్లాఱెనో
పరనిందాపరులన్ వధింప విదియున్ భాష్యంబె వారేమి చే
సిరి నీకున్ బరమోపకార మరయన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 110 ॥
దురమున్ దుర్గము రాయబారము మఱిన్ దొంగర్మమున్ వైద్యమున్
నరనాథాశ్రయ మోడబేరమును బెన్మంత్రంబు సిద్ధించినన్
అరయన్ దొడ్డఫలంబు గల్గునదిగా కాకార్యమే తప్పినన్
సిరియుం బోవును బ్రాణహానియు నగున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 111 ॥
తనయుం గాంచి ధనంబు నించి దివిజస్థానంబు గట్టించి వి
ప్రున కుద్వాహము జేసి సత్కృతికి~ం బాత్రుండై తటాకంబు నే
ర్పున~ం ద్రవ్వించి వనంబు వెట్టి మననీ పోలేడు నీసేవ~ం జే
సిన పుణ్యాత్ము~ండు పోవు లోకమునకున్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 112 ॥
క్షితినాథోత్తమ! సత్కవీశ్వరు~ండ్ వచ్చెన్ మిమ్ములం జూడ~ంగా
నత~ండే మేటి కవిత్వవైఖరిని సద్యఃకావ్యనిర్మాత తత్
ప్రతిభ ల్మంచిని తిట్టుపద్యములు చెప్పుం దాత~ండైనన్ మముం
గ్రితమే చూచెను బొమ్మటంచు రధముల్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 113 ॥
నీకుం గాని కవిత్వ మెవ్వరికి నేనీనంచు మీదెత్తితిన్
జేకొంటిన్ బిరుదంబు కంకణము ముంజే~ం గట్టితిం బట్టితిన్
లోకుల్ మెచ్చ వ్రతంబు నాతనువు కీలుల్ నేర్పులుం గావు ఛీ
ఛీ కాలంబులరీతి దప్పెడు జుమీ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 114 ॥
నిచ్చల్ నిన్ను భజించి చిన్మయమహా నిర్వాణపీఠంబు పై
రచ్చల్సేయక యార్జవంబు కుజన వ్రాతంబుచే~ం గ్రాంగి భూ
భృచ్చండాలుర~ం గొల్చి వారు దను~ం గోపింమన్ బుధుం డార్తు~ండై
చిచ్చారం జము రెల్ల~ం జల్లుకొనునో శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 115 ॥

www.chalisa.online

దంతంబు ల్వడనప్పుడే తనువునందారూఢి యున్నప్పుడే
కాంతాసంఘము రోయనప్పుడే జరక్రాంతంబు గానప్పుడే
వితల్మేన జరించనప్పుడె కురుల్వెల్లెల్ల గానప్పుడే
చింతింపన్వలె నీపదాంబుజములన్ శ్రీ కాళహస్తీశ్వరా! ॥ 116 ॥